


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

అక్షర **రాజముద్ర**

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAMUDHRA | RNI No: TELTEL/2024/86684

మేడ్చల్-మల్కాజ్‌గిరి | శుక్రవారం | 19.06.2026 | సంపుటి: 3 | సంచిక: 137 | పేజీలు : 8 | వెల : 2/-

MEDCHAL-MALKAJGIRI | FRIDAY | 19.06.2026 | VOLUME : 3 | ISSUE : 137 | PAGES: 8 | COST: 2/-



**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

- పేదల జోలికి వెళ్లకుండా.. కబ్జాదారుల భరతం పడుతోంది
- హైదరాబాద్ కాలుష్యం నివారించేందుకే వనమహోత్సవం
- ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది
- మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం
- గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం
- మొక్కను నాటి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి, జూన్ 18(రాజముద్ర న్యూస్):** ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతు న్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం

మిగతా 2వ పేజీలో..






## పీవీని ఆదర్శంగా తీసుకోవాలి: కేటీఆర్

- విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ
- మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 18 (రాజముద్ర న్యూస్):** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని బీఆ ర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మిగతా 2వ పేజీలో..

## మూడు రోజులు రిజిస్ట్రేషన్ సేవలు బంద్

- జూన్ 26 నుంచి 28 వరకు సేవల నిలిపివేత
- సర్వర్ అప్‌గ్రేడేషన్ పనుల కోసం నిర్ణయం
- జూన్ 29 నుంచి యథావిధిగా సేవలు

3







## పార్టీ బలోపేతంపై కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ చర్చలు

- సభ్యత్వ నమోదు, శిక్షణా తరగతులపై సమీక్ష
- జీహెచ్ఎంసీ ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం

3

వానాకాలం సాగుకు

## రైతులకు అండగా ప్రభుత్వం

- 30న రైతు భరోసా నిధులు విడుదల
- మధిర వేదికగా సిఎం రేవంత్ చేతుల మీదుగా అందచేత
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

2



## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- 11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం
- జూలై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, జూన్ 18 (రాజముద్ర న్యూస్):** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శు భవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన

మిగతా 3వ పేజీలో..




3

**నీట్ ఎగ్జామ్ విద్యార్థులకు ఉచిత ప్రయాణం**

# సన్నవడ్లకు పెరుగుతున్న ధరలు

- కేసముద్రం మార్కెట్లో పెరిగిన కొనుగోళ్లు

**మహబుబాబాద్, జూన్ 18 (రాజముద్ర న్యూస్):** సన్న ధాన్యానికి మద్దతు పెరుగుతోంది. మార్కెట్లలో మద్దతు ధరలను మించి ధరలు పెంచి కొనుగోళ్లు చేస్తున్నారు. ఈయేడు సరిగా పంటలు పండకపోతే ధరలు పెరుగుతాయన్న భావనలో వ్యాపారులు ఉన్నారు. మహబుబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ధాన్యం ధర ఈ సీజన్‌లో అత్యధికంగా క్వింటాకు రూ.2,906 నమోదైంది. గత 15 రోజులుగా ఈ మార్కెట్‌లో ఆరఎనఆర్ రకం వడ్లరేట్ రోజురోజుకూ పెరుగుతోంది. స్థానిక మార్కెట్‌కు ఈ` వేలం'లో

మిగతా 2వ పేజీలో..





2

అవినీతిపై ప్రశ్నిస్తే

## ఎదురుదాడులా?

- సమాధానం చెప్పకుండా తప్పించుకోలేరు
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై కొప్పుల ఫైర్




ఒడిశాలో ఈగల్ టీమ్

## భారీ ఆపరేషన్

- 500 కిలోల గంజాయి స్వాధీనం
- వాహనం వదిలేసి పరారైన స్మగ్లర్లు

2



## రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు

- సునీల్ కుమార్ బెయిల్ పిటిషన్ విచారణ
- ఎప్పటిలోగా లొంగిపోతారో చెప్పాలన్న హైకోర్టు
- విచారణ నేటికి వాయిదా వేసిన కోర్టు

**అమరావతి, జూన్ 18 (రాజముద్ర న్యూస్):** ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఈ విచారణ సందర్భంగా హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. పార్లమెంట్ సభ్యుడిపై కస్టోడియల్ టార్చర్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక ఐపీఎస్ అధికారికి ముందస్తు బెయిల్ రక్షణగా మా రకూడదని స్పష్టం చేసింది. ఈ విచారణ సందర్భం గా న్యాయస్థానం పిటిషనర్‌ను

మిగతా 3వ పేజీలో..

రాయదుర్గం భూముల వేలంపై

## హైకోర్టు స్టే

- అందులో 5 ఎకరాలు తమవేనంటూ ఎస్‌బిఐ పిటిషన్
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు

**హైదరాబాద్, జూన్ 18:** హైదరాబాద్ రాయదుర్గం భూముల వేలంపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. మూడు వారాల పాటు స్టే విధిస్తూ మధ్యంతర

మిగతా 2వ పేజీలో..







నెత్తురోడిన

## రాష్ట్ర రహదారులు

- వేర్వేరు ప్రమాదాల్లో 8మంది మృతి
- మేడ్చెల్ వద్ద ప్రమాదంలో ముగ్గురు మృతి
- వరంగల్ రహదారి ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

3



## పార్టీ లైన్ దాటితే క్షమించేది లేదు

- ఎంతటి వారైనా పార్టీకి కట్టుబడి ఉండాల్సిందే
- క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి

2

# అవినీతిపై ప్రశ్నిస్తే ఎదురుదాడులా?

**కరీంనగర్, జూన్ 18:**

ధాన్యం కొనుగోళ్లు, సంక్షేమ హాస్టళ్ల టెండర్లలో భారీ అవినీతి జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఈ విషయాలపై సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. ధర్మపురి నియోజకవర్గంలోని ఇసుక రీచ్‌లు మాయమయ్యాయన్న అంశం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నిజంగా ధైర్యం ఉంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలని సవాల్ విసిరారు. మంత్రి పదవికి రాజీనామా చేయడం అంత సులభమైన విషయం కాదని, ఎన్నో కష్టాలు పడి ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన లక్ష్మణ్‌కు రాజీనామా చేసే ధైర్యమే లేదని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలపై సమాధానాలు చెప్పలేక వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. హరీశ్‌రావును 'దొర' అంటూ కులాన్ని ప్రస్తావిస్తూ రాజకీయాలు చేస్తున్నావా? అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు ఆపలేదని గుర్తు చేశారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున్న కాంగ్రెస్ కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. తెలంగాణ బాగుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలిచి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు.

# రాయదుర్గం భూముల వేలంపై హైకోర్టు స్టే

**మొదటిపేజీ తరువాయి**

ఉత్తర్వులు జారీ చేసింది. మూడు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా ప్రతివాదులను న్యాయస్థానం ఆదేశించింది. రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లోని భూమికి ఇటీవల వేలం నిర్వహించారు. ఈ స్థలాన్ని ఎకరాకు రూ.237కోట్ల చొప్పున గౌరా వెంచర్స్ కొనుగోలు చేసింది. అయితే, ఆ భూమిలో 5 ఎకరాలు తమదేనంటూ హైకోర్టును ఎస్బీఐ బ్యాంక్ ఆశ్రయించింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. సర్వే నెంబర్ 83/1లోని 5 ఎకరాల భూమి తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాయదుర్గం భూముల వేలంపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎస్‌బీఐ, టీజీఐఐసీ, గౌర వెంచర్స్‌కు నోటీసులు జారీ చేసింది. రాయదుర్గంలోని పన్మక్తలో టీజీఐఐసీ జరిపిన భూముల వేలంపై ఇటీవల ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములు తమవేనంటూ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం వేలంపై స్టే విధించింది. ఇటీవల జరిగిన వేలంలో అక్కడ ఎకరం రూ.237 కోట్లు పలికిన సంగతి తెలిసిందే. సర్వే నం.83/1లో ఐదు ఎకరాల భూమిపై హక్కులు కోరుతూ ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. మే 6న జారీ చేసిన వేలం నోటిఫికేషన్‌తోపాటు తదనంతరం జరిగిన భూ విక్రయాన్ని, తమ వినతిపత్రాన్ని తిరస్కరిస్తూ మే 20న జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ ఎస్‌బీఐ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసింది. రాయదుర్గంలో ఎస్‌బీహెచ్‌కు 2010లో ఐదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించగా ఇందుకోసం రూ.13.33 కోట్లను చెల్లించింది. ఎస్‌బీఐలో ఎస్‌బీహెచ్ విలీనం కాగా, గతంలో ఈ స్థలంలో ఉన్న రెండు ఏటీఎంలను ఎస్‌బీఐ నిర్వహిస్తోంది. 2020లో గత ప్రభుత్వం భూకేటాయింపును రద్దు చేయగా ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ.. ఎస్‌బీఐ అభ్యర్థనను పునఃపరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. అనంతరం 2024లో ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ కేటాయింపును రద్దు చేయడంతో ఎస్‌బీఐ మరోసారి హైకోర్టును ఆశ్రయించింది.

# పార్టీ లైన్ దాటితే క్షమించేది లేదు

**హైదరాబాద్, జూన్ 18:**

ఎంతటి వారైనా సరే వారి వ్యక్తిగత సమస్యలను పార్టీపై రుద్ద వద్దని నేతలకు క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. వి□కు ఏమైనా సమస్యలు ఉంటే.. వాటిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లేకుంటే రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు వి□నాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లాలని నేతలకు ఆయన సూచించారు. గురువారం గాంధీ భవన్‌లో మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరవుతారన్నారు. కామారెడ్డిలో ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారని వివరించారు. షబ్బీర్ ఆలీకి నోటీసులు జారీ చేశామని చెప్పారు. ఆదివారం కమిటీ ముందు హాజరు కావాలని ఆయనకు సూచించామన్నారు. అందుకు షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ముందుగా షబ్బీర్ ఆలీ ఇచ్చిన ఫిర్యాదుపై క్రమశిక్షణ కమిటీ చర్చిందన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత తమ నిర్ణయం ప్రకటిస్తామని మల్లు రవి వెల్లడించారు. పార్టీ వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించిన క్రమశిక్షణ కమిటీ చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని నేతలకు ఎంపీ మల్లు రవి వార్నింగ్ ఇచ్చారు. పార్టీ క్రమశిక్షణ చైర్మన్, ఎంపీ మల్లు రవిని కలిసి అన్ని విషయాలు వివరించానని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. నోటీసులపై లిఖిత పూర్వక సమాధానం ఇచ్చానన్నారు. అన్ని విషయాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆయన్ని కోరినట్లు చెప్పారు. వారం రోజుల్లో అన్ని అంశాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మల్లు రవి తెలిపారని చెప్పారు. కమిటీ ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు కట్టుబడి ఉండాలని ఆయన సూచించారని వివరించారు.

# సన్నవడ్లకు పెరుగుతున్న ధరలు

**మొదటిపేజీ తరువాయి**

క్వింటాకు గరిష్ఠంగా రూ.2,906, కనిష్ఠంగా రూ.2, 226, సగటున రూ.2,589 ధరలతో వ్యాపారులు ఖరీదులు చేశారు. ధాన్యానికి ప్రభుత్వ కనీస మద్దతు ధర క్వింటాకు రూ.2,389 ఉండగా, ఈ సీజన్‌లో అంతకంటే ఎక్కువగానే మార్కెట్లో ధరలు ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉంటాయనే కారణాలతో వ్యాపారులు నిల్వ చేసేందుకు మార్కెట్లో ధాన్యం ఖరీదులు పెంచారు. ఈ క్రమంలో దేశీయంగా ధాన్యానికి డిమాండ్ ఏర్పడడంతో మార్కెట్లో ఈ సీజన్‌లో గత 15 రోజులుగా ధాన్యం సగటు ధర పెరుగుతూ వస్తోంది. ఈ నెల 1న ధాన్యం సగటు ధర రూ.2,475 నుంచి రూ.2,495 వరకు ఉన్నాయి. ఆ తర్వాత ఈనెల 4న సగటు ధర రూ.2, 589, 5న రూ.2636, 8న రూ.2,689, 9న రూ.2,729గా నమోదయ్యాయి. తాజా గా గరిష్ఠ ధర రూ.2,900 మార్కు దాటడం విశేషం.



# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

**మొదటిపేజీ తరువాయి**

ప్రారంభించారు. హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమి చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని



స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే.. ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో కాలుష్యం కంటే.. కల్వకుంట్ల వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని... హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా పేదల జోలికి వెళ్ళదని.. కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్ కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.

# మూడు రోజులు రిజిస్ట్రేషన్ సేవలు బంద్

**హైదరాబాద్, జూన్ 25:**



తెలంగాణ రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కీలక ప్రకటన విడుదల చేసింది. సర్వర్ అప్‌గ్రేడేషన్, నిర్వహణ పనుల నేపథ్యంలో జూన్ 26 నుంచి 28 వరకు రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.

శాఖ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు అనుబంధ ఆన్‌లైన్ సేవలకు సంబంధించిన సాంకేతిక పనులు చేపడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ మూడు రోజుల పాటు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ సేవలు, కార్యాలయ సేవలు అందుబాటులో ఉండవని స్పష్టం చేశారు.

ఐదేళ్ల తర్వాత ఈ స్థాయిలో సర్వర్ అప్‌గ్రేడేషన్ చేపడుతున్నట్లు ఐజీ తెలిపారు. అప్‌గ్రేడేషన్ పూర్తయిన తర్వాత సేవల భద్రత, వేగం, పనితీరు మరింత మెరుగుపడుతాయని చెప్పారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని వివరించారు. రిజిస్ట్రేషన్ సేవలు వినియోగించుకునే వారు ముందస్తుగా తమ పనులను ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు. అత్యవసర రిజిస్ట్రేషన్ అవసరాలు ఉన్నవారు జూన్ 26కు ముందుగానే ప్రక్రియ పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జూన్ 29 నుంచి అన్ని రిజిస్ట్రేషన్ సేవలను యథావిధిగా పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకువస్తామని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. అప్‌గ్రేడేషన్ అనంతరం సేవలు మరింత సురక్షితంగా, వేగవంతంగా అందుతాయని పేర్కొన్నారు.

# ఒడిశాలో ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్

**హైదరాబాద్, జూన్ 18:**

గంజాయి అక్రమ రవాణాపై తెలంగాణ ఈగల్ టీమ్ మరో భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఒడిశాలోని కోరాపుట్ అటవీ ప్రాంతాల్లో గంజాయి స్మగ్లింగ్ ముఠాను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన చర్యల్లో 500 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుంది. కోరాపుట్ అడవుల నుంచి తెలంగాణకు భారీ మొత్తంలో గంజాయిని తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో ఈగల్ టీమ్ రంగంలోకి దిగింది. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందం భారీగా వెంబడించింది. ఈగల్ టీమ్ వెంటాడడంతో స్మగ్లర్లు తాము ప్రయాణిస్తున్న బొలెరో వాహనాన్ని అక్కడే వదిలేసి పరారైనట్లు అధికారులు తెలిపారు. ఘటన స్థలంలో వదిలివేసిన బొలెరో వాహనాన్ని, అందులో ఉన్న సుమారు 500 కిలోల గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు సమాచారం. రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ టీమ్ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. గతంలోనూ ఇతర రాష్ట్రాల్లో నిర్వహించిన ఆపరేషన్ల ద్వారా పలు మాదక ద్రవ్యాల ముఠాలను పట్టుకుని కేసులు నమోదు చేసింది. తెలంగాణలో కూడా వరుస దాడులు నిర్వహిస్తూ గంజాయి అక్రమ రవాణా నెట్‌వర్క్‌లపై ఉక్కుపాదం మోపుతోంది.

# పీవీని ఆదర్శంగా తీసుకోవాలి: కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి**




విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని బేగంపేట బ్రాహ్మణవాడిలో ఉన్న స్వామి రామానంద తీర్థ మెమోరియల్ స్కూల్‌ను సందర్శించిన ఆయన విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. అలాగే తలసాని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 16 భాషల్లో ప్రావీణ్యం సంపాదించిన పీవీ నరసింహారావు దేశానికే కాక ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో 2023లో కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభించిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థుల సంక్షేమానికి దోహదపడే కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు. పిల్లలతో గడిపే ప్రతి క్షణం ఆనందాన్ని ఇస్తుందని, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం కూడా అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. స్వామి రామానంద తీర్థ మెమోరియల్ స్కూల్‌కు అవసరమైన అదనపు తరగతి గదులు, ఆధునిక గ్రంథాలయ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ట్రస్ట్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

# వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

**హైదరాబాద్, జూన్ 18:**

ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా సహకరించాలని కేంద్రాన్ని కోరారు. అందుకు మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఐఆరఎఫ్‌సీ నుంచి రావాల్సిన రుణాన్ని వెంటనే విడుదల చేయించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్టా□భివృద్ధికి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టుల అనుమతులు ఇప్పించడానికి కలిసి రావాలని బీజేపీ ఎంపీలకు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఇకపై డిజిటల్ క్యాబినెట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇక వీబీ` జీ ఆరఏఎం జీ పై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు సీతక్క, తుమ్మల, ఉత్తమ్ ఉంటారు. దీనిపై ఇతర రాష్టాల్లో□ అధ్యయనం తర్వాత.. జూన్ 25 లోపు ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అందజేయనుందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

# పార్టీ బలోపేతంపై కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ చర్చలు

**హైదరాబాద్, జూన్18:**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు గురువారం సాయంత్రం భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన ఇద్దరు నేతలు ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.
సమావేశంలో ప్రధానంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, పార్టీ శ్రేణులకు నిర్వహించనున్న శిక్షణా తరగతులు, జీహెచ్‌ఎంసీ ఎన్నికల సన్నద్ధతపై చర్చ జరిగినట్లు సమాచారం. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై కేసీఆర్ కేటీఆర్, హరీశ్‌రావులకు పలు సూచనలు చేసినట్లు తెలిసింది.
రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా సమావేశంలో



విస్తృతంగా చర్చించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ముఖ్యంగా జీహెచ్‌ఎంసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడంపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## తంత్రీ వాయిద్య కారుడు రామయ్యకు పురస్కారం

- **అభినందనలు తెలిపిన గ్రామస్థులు**

**పెద్దపల్లి, జూన్ 18:**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామానికి చెందిన, కడ్డీ తంత్రి వాయిద్య కళాకారుడు దురిచేటి రామయ్యకు కేంద్ర ప్రభుత్వ పురస్కార్ అవార్డు దక్కింది. ఆయన ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తులు పులి వెంకటేశంతో పాటు పలువురు రామయ్య ఇంటికి వెళ్లి అవార్డుకు ఎంపిక కావడం పట్ల శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రామయ్య కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి


హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మీ పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస‌ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ముగిసిన బ్రహ్మనాయుడు కస్టడీ

- **కోర్టుకు తరలించిన పోలీసులు**

**హైదరాబాద్, జూన్ 18:**

ఫేక్ జీవో కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కస్టడీ పూర్తయ్యింది. మూడురోజుల కస్టడీ ముగియడంతో బొల్లా బ్రహ్మనాయుడిని రంగారెడ్డి జిల్లా కోర్టుకు పోలీసులు తరలించారు. బ్రహ్మనాయుడిని సైబరాబాద్ ఈవోడబ్ల్యూ అధికారులు మూడు రోజులపాటు కస్టడీకి తీసుకొని విచారించారు. అయితే కస్టడీలో పోలీసులకు మాజీ ఎమ్మెల్యే ఏమాత్రం సహకరించనట్లు తెలుస్తోంది. ఏ ప్రశ్న అడిగినా 'తెలియదు, గుర్తులేదు' అనే సమాధానాలు చెప్పినట్లు సమాచారం. రూ.1000 కోట్ల భూమిని అక్రమంగా కొట్టేయాలని బ్రహ్మనాయుడు ప్లాన్ చేసినట్టు ఈవోడబ్ల్యూ అధికారుల విచారణలో వెల్లడైంది. భూమిని కొట్టేసేందుకు బ్రహ్మనాయుడు రూ.8 కోట్లు సమకూర్చినట్లు అధికారులు గుర్తించారు. దీనిపైనే ప్రశ్నలు వేయగా.. మాజీ ఎమ్మెల్యే సమాధానాలు దాటవేసినట్లు తెలుస్తోంది. మరికొన్ని ప్రశ్నలకు మౌనంగా



ఉంటూ తనకేం తెలియదని బుకాయించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఐదుగురు నిందితులు కస్టడీలో వెల్లడించిన వివరాలను ఆధారంగా చేసుకొని బ్రహ్మనాయుడిని అధికారులు ప్రశ్నించారు. 'వారు చెప్పిన సమాధానాలకు నాకు ఎలాంటి సంబంధం లేదు' అని పోలీసుల ముందు బ్రహ్మనాయుడు బుకాయించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది.



# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ

- **జర్నలిస్టులకు అవగాహన కార్యక్రమం**

**హైదరాబాద్, జూన్ 18:**

జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ అంశంపై తెలంగాణ మీడియా అకాడమి, తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ అధికారులతో ప్రత్యేక అవగాహన మరియు పరస్పర చర్చా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ఈ నెల 22వ తేదీ సోమవారం నాడు ఉదయం 11.00 గంటలకు మీడియా అకాడమి ఆడిటోరియం, చాపెల్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్‌లో నిర్వహించబడుతుంది. ఈ సమావేశంలో ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ అధికారులు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పక్రియ, దాని లక్ష్యాలు, అమలు విధానం, ప్రజల భాగస్వామ్యం, ఓటరు నమోదు, సవరణలు తదితర అంశాలపై సమగ్రంగా వివరించనున్నారు. అలాగే జర్నలిస్టులు తమ సందేహాలను నేరుగా అధికారులను అడిగి నివృత్తి చేసుకునే అవకాశం కల్పించబడుతుంది. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1.00 గంటలకు ముగియనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన జర్నలిస్టులు తమ పేర్లను 20వ తేదీ మధ్యాహ్నం 1.00 గంటలలోపు వాట్సాప్ నంబర్ 7093600977 కు పంపి నమోదు చేసుకోవలసిందిగా కోరడమైనది. కార్యక్రమ నిర్వహణ సౌలభ్యం దృష్ట్యా, నిర్దేశిత గడువులోపు తమ పేర్లను నమోదు చేసుకున్న జర్నలిస్టులకు మాత్రమే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుంది.

# రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు

మొదటిపేజీ తరువాయి

ఉద్దేశించి 'ఎప్పటిలోగా సరెండర్ అవుతారని ప్రశ్నించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధిపై కస్టోడియల్ టార్చర్ ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని పేర్కొంది. పార్లమెంట్‌పై దాడి చేసిన వ్యక్తులకు, ఒక పార్లమెంట్ సభ్యుడిని కస్టడీలో వేధించిన వారికి మధ్య పెద్ద తేడా లేదని కోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి సంఘటనల్లో పాల్గొనకుండా ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి తనను తాను నియంత్రించుకోవాల్సిన బాధ్యత ఉందని వ్యాఖ్యానించింది. ఎంపీని వేధింపులకు గురిచేయబోతున్నారని సునీల్ కుమార్ నాయక్‌కు ముందే తెలుసునని హైకోర్టు తెలిపింది. ఈ వ్యవహారంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆయన కీలక పాత్ర పోషించినట్లు ప్రాథమికంగా కనిపిస్తోందని పేర్కొంది. అందువల్ల ఆయన స్వచ్ఛందంగా వెళ్లి పోలీసుల ఎదుట సరెండర్ కావడం మంచిదని సూచించింది. ముందస్తు బెయిల్ కోరుతూ కొనసాగాలా, లేక సరెండర్ అయ్యే మార్గాన్ని ఎంచుకోవాలా అనే విషయంపై నిర్ణయం తీసుకుని కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. సునీల్ కుమార్ నాయక్ తరపు న్యాయవాది స్పందిస్తూ, పిటిషనర్‌తో సంప్రదించి తదుపరి నిర్ణయాన్ని హైకోర్టుకు తెలియజేస్తామని చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి కోర్టు ముందు తమ వాదనలు వినిపిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తుది నిర్ణయం తీసుకోకుండా, కేసు విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తదుపరి విచారణలో సునీల్ కుమార్ నాయక్ తరపు నిర్ణయం, కోర్టు పరిశీలనలు కీలకంగా మారనున్నాయి.

# నీట్ రీటెస్ట్ నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

- **వందతులను నమ్మొద్దని విద్యార్థులకు వినతి**
- **21న రీ టెస్టు కోసం ఏర్పాట్లు పూర్తి: ఎన్‌టీఏ**

**న్యూఢిల్లీ, జూన్ 18 :**

నీట్`యంజీ రీటెస్టును పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' ఎన్టీఏ తెలిపింది. విద్యార్థులు ప్రశాంతంగా ఉండి.. పరీక్ష సన్నద్ధతపై దృష్టి పెట్టాలని సూచించింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21న రీటెస్టు ఉంటుందని.. పరీక్ష వాయిదా పడుతుందన్న వదంతులను, సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప□చారాన్ని నమ్మొద్దని 'ఎక్స' వేదికగా సందేశం విడుదల చేసింది. ఎన్‌టీఏ నుంచి వచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని తెలిపింది. మరోవైపు.. పరీక్ష నిర్వహణపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే మే 3నాటి పరీక్షను రద్దు చేశాం. ఈ వ్యవహారం నుంచి పాఠాలు నేర్చుకుని పరీక్షా పక్రియను మరింత బలోపేతం చేశాం. సంబంధిత మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమన్వయంతో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేశాం. పటిష్ఠమైన, బహుళ అంచెల భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. పరీక్ష సంబంధిత ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థులు 'మానస' మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్ నంబర్‌ను (14416) సంప్రదించి సాయం కోరవచ్చని ఎన్‌టీఏ సూచించింది. పరీక్షకు ఇంకా మూడు రోజులే మిగిలి ఉన్నాయి. ఇప్పటికే సిద్ధమయ్యారు.. కాబట్టి అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టండి. ప్రశాంతంగా ఉండండి. బాగా విశ్రాంతి తీసుకోండి. మీ నుంచి ఇదే కోరుకుంటున్నాం అని అభ్యర్థులను ఉద్దేశించి ఎన్‌టీఏ పేర్కొంది. తల్లిదండ్రులు, అధ్యాపకులు కూడా.. విద్యార్థులను ప్రశాంతంగా ఉంచాలని, ధ్రువీకరించని సమాచారాన్ని వారితో షేర్ చేసుకోవద్దని విజ్ఞప్తి చేసింది. వారు స్థిరమైన మనసుతో, నిశ్చింతగా పరీక్షకు వెళ్లేలా చూడాలని సూచించింది. పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3నాటి నీట్`యంజీ పరీక్ష రద్దయిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.

# అనుమానాస్పద స్థితిలో దంపతుల మృతి

- **కుమారుడి ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు**

**కుమ్రంభీం ఆసిఫాబాద్, జూన్ 18:**

కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్ మండలంలో అనుమానాస్పద స్థితిలో దంపతులు మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. తుంపల్లి గ్రామపంచాయతీ కోసార గ్రామ పరిధిలోని భవానీ నగర్‌లో దారుణం చోటు చేసుకుంది. బానోత్ రాజు ,సునీత దంపతులు బుధవారం రాత్రి అనుమానాస్పదంగా మృతి చెందారు. ఇద్దరు దంపతులు కొడుకు, కోడలుతో కలిసి భవానీనగర్‌లో జీవనం కొనసాగిస్తున్నారు. రాత్రి భోజనం చేసిన అనంతరం భార్యాభర్తలు ఇద్దరు ఇంటి బయట వరండాలో పడుకున్నారు. రాత్రి 3 గంటల ప్రాంతంలో కరెంట్ పోవడంతో కోడలు తమ చిన్న పాపను అత్త సునీత దగ్గర పడుకోబెట్టేందుకు వచ్చి నిద్ర నుంచి లేపే ప్రయత్నం చేయగా ఆమె నుంచి స్పందన రాకపోవడంతో చూడగా అప్పటికే ఇద్దరు మృతి చెందారు. గతంలో పీరీల విషయంలో గొడవలు జరిగాయని, తమ తల్లిదండ్రులను హత్య చేసి ఉంటారని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆసిఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.






# యూరియా యాప్ తొలగించాల్సిందే

- **బిఆరఎస్ ఆధ్వర్యంలో ఆందోళన**
- **ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల ప్రశాంత్ రెడ్డి**

**నిజామాబాద్, జూన్ 18:**

యూరియా యాప్‌ను తక్షణం తొలగించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా వేల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద బీఆరఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆందోళనకు దిగారు. రైతులు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ మంత్రి నేతృత్వంలో జాతీయ రహదారిపై నేతలంతా కలిసి బైఠాయించారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల ఉసురు పోసుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త తరహా యూరియా పంపిణీ వ్యవస్థను తీసుకువచ్చిందని ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. దుకాణాల్లో లేని యూరియా బస్తాలు యాప్ ద్వారా ఎలా రైతులకు అందుతాయని ప్రశ్నించారు. యాప్ వల్ల గ్రామాల్లో రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అందుకే యూరియా యాప్ తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూరియా యాప్ పోవాలి.. రేవంత్ దిగిరావాలి' అంటూ నినాదాలు చేశారు. రైతులకు తక్షణమే యూరియా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులపై కక్ష సాధింపు చర్యలో భాగంగానే యూరియా యాప్ తెచ్చి రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సకాలంలో రైతుబంధు ఇవ్వక రైతులను ప్రభుత్వం నట్టేట ముంచుతుందని మండిపడ్డారు. బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో రైతును రాజును చేసే ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నా రేవంత్ సర్కార్ పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో సకాలంలో రైతులకు ఎరువులు సకాలంలో పథకాలు అందించడంతోపాటు రైతు సంక్షేమం కోరిందని గుర్తు చేశారు.

# నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

- **వేర్వేరు ప్రమాదాల్లో 8మంది మృతి**
- **మేడ్చెల్ వద్ద ప్రమాదంలో ముగ్గురు మృతి**

**హైదరాబాద్, జూన్ 18:**

రాష్ట్రంలోని రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు. హైదరాబాద్ ` వరంగల్ జాతీయ రహదారిపై మినీ ట్రక్కును లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఎస్సై బండి శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలంలో కిరాణా దుకాణం నిర్వహించే జాట్ రోహిత్, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లికి చెందిన మధు.. టాటా ఏస్ మినీ ట్రక్కులో హైదరాబాద్ నుంచి కిరాణా సామగ్రి తీసుకొస్తుండగా.. తెల్లవారుజామున జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల సవి□పంలోకి రాగానే ట్రక్కు టైరు పంక్చర్ అయింది. అదే దారిలో వెళ్తున్న లారీని ఆపి జాకీ తీసుకున్నారు. లారీ క్లీనర్ రాజేందర్, ట్రక్కు □డైవర్ మధు, కిరాణా దుకాణ యజమాని రోహిత్.. పంక్చర్ అయిన టైరును మారుస్తున్న క్రమంలో వెనుక నుంచి మరో లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు జనగామ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పరిధిలోని తుర్కపల్లి`మురహరిపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అతి వేగంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందిన వెంటనే మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కారులో నుంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదంతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నించారు. వికారాబాద్‌జిల్లా పరిగి మండలం చిగురాల్‌పల్లి వద్ద బైక్‌ను టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో మోమిన్‌కలాన్‌కు చెందిన జావీద్‌పాషా (30) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో ముగ్గురు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న కారు, డీసీఎం వ్యాన్ సిరిసిల్ల బైపాస్‌పై ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న అభిషేక్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ముగ్గురు గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న వారిది జగిత్యాలగా తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.




# నీట్ ఎగ్జామ్ విద్యార్థులకు ఉచిత ప్రయాణం

- **రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**హైదరాబాద్, జూన్ 18:**

నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు . జూన్ 21న జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ప్రయాణం అందిస్తున్నట్లు ప్రకటించారు . పరీక్షా రాసే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది నీట్ పరీక్ష కోసం.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కీలక మార్పులను ప్రకటించింది. ఎగ్జామ్ ను మరింత పారదర్శకంగా, సురక్షితంగా, విద్యార్థులకు అనుకూలంగా మార్చేందుకు ఎన్టీఏ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. గతంలో ఉన్న నిబంధనలను సవరిస్తూ ఈసారి ఎగ్జామ్ టైంను 195 నిమిషాలకు పెంచారు. ఎగ్జామ్ మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు జరగనుంది. ఎగ్జామ్ ప్రారంభానికి ముందు అటెండెన్స్ డాక్యుమెంట్స్ పై సైన్ లు చేయడం, ఇన్విజిలేషన్ లాంఛనాలు పూర్తి చేయడం వంటి పరిపాలనాపరమైన పనుల వల్ల.. విద్యార్థులు తమకు కేటాయించిన రాత సమయాన్ని నష్టపోకూడదనే ఉద్దేశంతో ఎన్టీఏ ఈ అదనపు సమయాన్ని కేటాయించింది. దీనివల్ల అభ్యర్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్ష రాయడంపైనే పూర్తిగా దృష్టి పెట్టవచ్చు. ఎగ్జామ్ రోజున విద్యార్థులకు పూర్తి స్పష్టత, సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా తెచ్చిన ఈ కొత్త నిబంధనలను అభ్యర్థులందరూ గమనించాలని ఎన్టీఏ స్పష్టం చేసింది.




# విద్యారంగంలో మార్పులు కావాలి!

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం ఒక గొప్ప ముందడుగనే చెప్పాలి. అందరికీ విద్య అన్నది ప్రభుత్వ పరంగా చేపట్టడం ఆహ్వానించదగ్గ విషయం. విద్య,వైద్యం విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటే ఓ ఐదేళ్లలో గణనీయమైన మార్పులు తీసుకుని రావచ్చు. గ్రామస్థాయి వరకు ప్రాథమిక విద్య, ప్రాథమిక వైద్యం అందితే ప్రజలకు అంతకు మించి కావాల్సింది లేదు. కులాలు, మతాల వారీగా హాస్టళ్లు, స్కూళ్ల వల్ల సమాజంలో అసమానతలు పెరిగాయి. ఇదే విషయాన్ని పదేపదే ప్రస్తావిస్తున్న సిఎం రేవంత్ ఓ మంచి అడుగు వేశారనే చెప్పాలి. అయితే ఇదొక్కటే సరిపోదు. రేవంత్ రెడ్డి పదవీ కాలంలో రెండున్నరేళ్లు పూర్తయ్యాయి. ఇంకా రెండేళ్ల పదవీకాలం మాత్రమే ఉంది. కనీసం ఉన్న స్కూళ్లనయినా బాగుచేసి, హాస్టళ్లను స్కూళ్లకు అనుసంధానం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలి. కెసిఆర్ హయాంలో కెజి టూ పిజి అని ప్రగల్భాలు పలికారు. కానీ దానిని ఏనాడు పట్టాలకు ఎక్కించలేక పోయారు. ఆనాడే చేసివుంటే పదేళ్లలతో తెలంగాణ విద్యావ్యవస్థ రూపురేఖలు మారి ఉండేవి. ఇప్పటికైనా కామన్ విద్యావిధానం తీసుకుని రావాలి. అందరికీ ఒకేచోట విద్యను తీసుకుని వస్తే ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ కూడా తగ్గుంది. గ్రామాల్లో కూడా సామాన్య జనం నేటికీ అప్పులు చేసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. దీనిని తక్షణం నిరోధించాలి. ఈ దోపిడీని అరికట్టాలి. స్కూళ్లను అభివృద్ధి చేయడం వల్ల సమాజాంలో కులాల మధ్య అంతరాన్ని తొలగించడంతో పాటు, కుటుంబాల ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దవచ్చు. ప్రైవేట్ దోపిడీని అరికట్టవచ్చు. అలాగే ఏకీకృత విద్యకు కృషి చేయాలి. విద్యా వివక్షను రూపుమాపాలంటే కామన్ స్కూల్ విధానం వెంటనే అమలు చేయాల్సి ఉంది. తెలంగాణ పబ్లిక్ స్కూల్ కాన్సెప్ట్‌ను సిఎం తప్పనిసరిగా అమలు చేయగలిగితే అతిపెద్ద విజయం సాధించినట్లుగా చెప్పవచ్చు. అలా కాకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు ప్రవేశపెట్టినా లాభం ఉండదు. ఎంతగా డబ్బులు ఖర్చు చేసినా అత్యధిక విద్యార్థులున్న ప్రైవేటు విద్యా సంస్థలను నియంత్రించకుండా, ప్రభుత్వ బడులను సంస్కరించకుండా ముందుకు సాగితే సత్ఫలితాలు సాధించలేం. ప్రభుత్వ బడికి గతంలో ఉన్న ఇమేజ్ తీసుకుని రావాలంటే ప్రైవేటుకు దీటుగా ఉన్నాయన్న భరోసా కల్పించాలి. అందుకు గట్టి కృషి చేయాలి. నాణ్యమైన ఉచిత విద్య ప్రభుత్వ బడిలో దొరుకుతుందనే గట్టి నమ్మకం మాత్రమే ప్రభుత్వ విద్యా సంస్థలలో నమోదు పెంచుతుంది. కాబట్టి పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గ్రామాల వారీగా ఏకీకృత కామన్ పాఠశాల వ్యవస్థకు రూపకల్పన చేయాలి. అంతేగాక ఇబ్బడి ముబ్బడిగా కనీస వసతులు లేకుండా నడుస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలను నిషేధించాలి. లేదా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఇలా చేయగలిగితే సిఎం రేవంత్ ర ఎడ్డి ఆశించిన ఫలితాలు వస్తాయి. అంతరాలు లేని శాస్త్రీయ విద్య అందరికీ అందుబాటులోకి వస్తుంది. కామన్ స్కూల్ విధానం మాత్రమే ప్రజలకు ఏకైక విద్యా ప్రత్యామ్నాయంగా గుర్తించి ముందుకు సాగేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం దోహదపడుతుంది. గ్రామాల్లో నర్సరీ నుంచి ఇంటర్ వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ఒకే స్కూల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. తెలుగు మీడియం అయినా ఆంగ్లబోధనను కూడా తప్పనిసరి చేయాలి. స్పోకెన్ ఇంగ్లీష్‌తో దీన్ని అధిగమించవచ్చు. ఇప్పుడు విద్యారంగానికి ఖర్చు చేస్తున్న నిధులతోనే ఏకీకృత విద్యను అందుబాటులోకి తీసుకుని రావచ్చు. గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు అందరి పిల్లలు ఒకే పాఠశాలలో చదువుకునే ఏకీకృత విధానం అమలు కావాలి. అక్కడే విద్యార్థులు బ్రేక్ ఫాస్ట్ మొదలు, మధ్యాహ్న భోజనం అందించాలి. ఇంటి నుంచి పిల్లలు స్కూలుకు వచ్చేలా అవసరమైతే ట్రాన్స్‌పోర్టు కూడా ఏర్పాటు చేయాలి. ఇది కుల, మత వైషమ్యాలు లేని విద్యా వ్యవస్థకు పునాది వేయగలదు. ఒక మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లాంటి స్కూల్ ఉంటే ఆ చుట్టుపక్కల విద్యార్థులంతా స్కూల్ బస్సుల్లో వచ్చి పోయేలా సౌకర్యాలు కల్పించాలి. దీనివల్ల పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలోనే పెరగగలరు. హాస్టళ్లలో పడి బాల్యం కోల్పోకుండా చూడగలం. తల్లిదండ్రుల అజమాయిషీలో వారికి ఖర్చు లేకుండా అంతా ప్రభుత్వ కనుసన్నల్లో విద్యను నేర్చుకోగలరు. ఇలా కిలోమీటరు నుంచి ఐదు కిలోమీటలర్ పరిధి వరకు పిల్లలకు స్కూలును అందుబాటులోకి తీసుకుని రావడం ద్వారా సంక్షేమ హాస్టళ్ల బాధ తప్పుతుంది. ఇకపోతే ప్రత్యేక అవసరాలు గల మూగ, బధిర, అంధ బాలలకు మాత్రం ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసి, దానికి అనుబంధంగా మాత్రం హాస్టళ్లను కొనసాగించాలి. మానసిక ఎదుగుదల లేని పిల్లలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలుగా గుర్తించినా, వారిని తల్లిదండ్రుల ప్రత్యేక పర్యవేక్షణ కిందనే ఉంచి, పాఠశాలల వసతులను కల్పించాలి. అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్ లాంటి దేశాల్లో సైతం ఏకీకృత పాఠశాల వ్యవస్థ ప్రభుత్వ రంగంలోనే విస్తృతంగా అభివృద్ధి చెందింది. మన దేశంలో నియంత్రణ, నియమాలు లేకుండా విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాల వ్యవస్థను అనుమతించడం వల్ల విద్యావ్యవస్థ వెర్రితలలు వేసింది. అవసరాలకు మించి ప్రైవేటు పాఠశాలల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ దెబ్బ తింటోంది. తెలంగాణలో ఇప్పటికే నాలుగు వేల పాఠశాలలు మూతపడ్డాయని అంటున్నారు. 19లక్షల విద్యార్థులు ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతుంటే, 36లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. మనకు ఇంగ్లీష్ లేనిదే ముద్ద దిగదు. సామాన్యులు కూడా తమ పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడాలని అనుకుంటారు. అందుకు ప్రభుత్వ స్కూళ్లలో స్పోకెన్ ఇంగ్లీష్ తప్పనిసరి చేయాలి. ఎల్‌కెజి నుంచే అది మొదలు కావాలి. మీడియం తెలుగు అయినా స్పోకెన్ ఇంగ్లీష్ ఉంటే పిల్లలు కూడా పెద్దయ్యాక బెరకు లేకుండా దూసుకు పోగలరు. ఇవన్నీ గమనించి విద్యారంగాన్ని పటిష్టం చేసే చర్యలకు అడుగులు వేస్తే విద్యారంగంలో విప్లవం సాధించగలం.

# ఆధార్‌ను ఐడెంటిటీకే పరిమితం చేయాలి

**పౌరసత్వం, నివాస ధ్రువీకరణ తదితరాలకు వాడొద్దు**

**పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ**




**న్యూఢిల్లీ, జూన్ 18:** ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధ్రువీకరణకు ప్రూఫ్‌గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్‌కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్‌ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటను స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసం, న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్ ను విచారించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్ గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువుగా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్నికల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్‌లకు ఆధార్ కార్డును వినియోగిస్తున్నారని, ఇది ఆధార చట్టానికి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్ కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉడాయ్. అయినప్పటికీ, ఆధార్‌ను స్కూల్ అడ్మిషన్లు,ప్రాపర్టీ కొనుగోలు, బర్త్ ప్రూఫ్ రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం వయస్సు, పౌరసత్వం, నివాస ధృవీకరణ పత్రంగా ఉపయోగించడమే కాకుండా, కొత్త ఓటరు నమోదుకు, పుట్టిన తేదీకి, నివాస ధృవీకరణ పత్రంగా కూడా వాడుతున్నారు. ఈ విధంగా, చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్‌ను ఉపయోగించి వివిధ డాక్యుమెంట్లను పొందుతున్నారని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఎన్నికల పక్రియలలో ధృవీకరణ వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాలని, సంస్కరణలను పర్యవేక్షించేందుకు విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు.

# 'డార్క్ వెబ్'గా టెలిగ్రామ్




- కేంద్రం సంచలన ఆరోపణలు
- సైబర్ నేరాలు, పేపర్ లీకులు, ఉగ్ర ప్రచారానికి వేదికగా మారిందని ఆరోపణ
- ఢిల్లీ హైకోర్టులో కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ, జూన్ 18:** ప్రముఖ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్ చట్టవిరుద్ధ కార్యకలాపాలు, సైబర్ నేరాలకు ప్రధాన వేదికగా మారిందని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టుకు తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో టెలిగ్రామ్ ఒక కొత్త 'డార్క్ వెబ్'లా రూపాంతరం చెందిందని, నేరస్థులు, సైబర్ మోసగాళ్లు, ఉగ్రవాద సంస్థలు దీనిని విస్తృతంగా వినియోగిస్తున్నాయని అఫిడవిట్‌లో పేర్కొంది. నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ, వాటి పంపిణీకి టెలిగ్రామ్ ఛానళ్లు వేదికగా మారాయని కేంద్రం ఆరోపించింది. దీంతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని తెలిపింది. టెలిగ్రామ్ ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలపై ఫిర్యాదులు భారీగా పెరిగాయని, హ్యాకర్లు దొంగిలించిన డేటా విక్రయాలు, మనీ లాండరింగ్ కార్యకలాపాలకు కూడా ఈ వేదికను వినియోగిస్తున్నారని పేర్కొంది. చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్ వ్యాప్తి చెందడం భద్రతా సంస్థలకు తీవ్ర సవాలుగా మారిందని వెల్లడించింది. ఉగ్రవాద సంస్థలు తమ భావజాల ప్రచారం, తప్పుడు సమాచార వ్యాప్తికి టెలిగ్రామ్ గ్రూపులను ఉపయోగిస్తున్నాయని కేంద్రం తెలిపింది. అలాగే మాల్వేర్ పంపిణీ, సైబర్ దాడుల నిర్వహణకు కమాండ్ అండ్ కంట్రోల్ ప్లాట్‌ఫామ్‌గా కూడా టెలిగ్రామ్‌ను వినియోగిస్తున్నట్లు పేర్కొంది. పౌరుల మొబైల్ నంబర్లు, గుర్తింపు పత్రాల వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని యాక్సెస్ చేసే బోట్లు కూడా టెలిగ్రామ్‌లో పనిచేస్తున్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కొత్త సినిమాలు, వెబ్‌సిరీస్‌లు తదితర కాపీరైట్ కంటెంట్‌ను అక్రమంగా పంపిణీ చేయడం వల్ల సృష్టికర్తలకు భారీ నష్టం జరుగుతోందని కేంద్రం వివరించింది. టెలిగ్రామ్‌లోని అధిక ప్రైవసీ, అనామక ఫీచర్లు నేరగాళ్లకు రక్షణ కవచాలుగా మారాయని కేంద్రం పేర్కొంది. వినియోగదారులు తమ ఫోన్ నంబర్లు, ఐడీలను దాచుకునే అవకాశం ఉండటంతో నేరాల వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించడం దర్యాప్తు సంస్థలకు క్లిష్టంగా మారుతోందని హైకోర్టుకు వివరించింది.

# టీఎంసీకి ఎదురుదెబ్బ

**రితబ్రత బెనర్జీ నియామకంపై స్టేకు నిరాకరణ**

**కోల్‌కతా, జూన్ 18:** తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు కోల్‌కతా హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా రితబ్రత బెనర్జీ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. జస్టిస్ కృష్ణారావు నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించి, తదుపరి విచారణ పూర్తయ్యే వరకు అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయం అమలులో కొనసాగుతుందని స్పష్టం చేసింది. దీంతో కేసు తుది తీర్పు వెలువడే వరకు రితబ్రత బెనర్జీ గుర్తింపు పొందిన ప్రతిపక్ష నాయకుడిగానే కొనసాగనున్నారు. ఈ కేసులో అఫిడవిట్ల మార్పిడిని త్వరగా పూర్తి చేయాలని ఇరు పక్షాలకు న్యాయస్థానం ఆదేశించింది. ప్రతివాదులు 3 వారాల్లోగా తమ వ్యతిరేక అఫిడవిట్‌ను దాఖలు చేయాలని, దానిపై పిటిషనర్లు రెండు వారాల్లో స్పందించాలని సూచించింది. తదుపరి విచారణను జులై 28కు వాయిదా వేసింది. కాగా, టీఎంసీ నుంచి బహిష్కరణకు గురైన రితబ్రత బెనర్జీ ఇటీవల పార్టీకి వ్యతిరేకంగా తిరుగుబాటు ఎమ్మెల్యేలకు నాయకత్వం వహిస్తున్నారు. తమకు 58 మంది టీఎంసీ ఎమ్మెల్యేల మద్దతు ఉందని ప్రకటిస్తూ, అభిషేక్ బెనర్జీ నాయకత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేశారు. తిరుగుబాటు వర్గం వాదనను పరిగణనలోకి తీసుకున్న అసెంబ్లీ స్పీకర్ రతీంద్ర బోస్ రితబ్రత బెనర్జీని ప్రతిపక్ష నాయకుడిగా గుర్తించారు. అయితే, అధికారిక రాజకీయ పార్టీని పక్కనబెట్టి స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నారని, ఇది రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమని ఆరోపిస్తూ టీఎంసీ వర్గం హైకోర్టును ఆశ్రయించింది.




# హర్మూజ్ తెరుచుకున్నా ఇంధన ధరలు తగ్గవు

**ఇప్పట్లో తగ్గించే ఉద్దేశం లేదన్న కేంద్రం**

**న్యూఢిల్లీ, జూన్ 18:** అమెరికా– ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందంతో పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు దిగిరానున్నాయి. అయితే, ముడి చమురు ధరలు తగ్గినా.. భారత్‌లో వెంటనే ఇంధన ధరలను మాత్రం తగ్గించలేమని కేంద్రం తాజాగా స్పష్టం చేసింది. పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ ఇటీవల ఇంధన ధరలు పెంచడంపై గురువారం మాట్లాడారు. లీటరుకు దాదాపు రూ.3.94 మాత్రమే పెంచామన్నారు. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినంత మాత్రాన.. ఆ పెంపును వెంటనే తగ్గించలేమన్నారు. హర్మూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ.. ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. దీంతో తక్కువ ధరకు లభించే ముడి చమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. ఇలా పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని స్పష్టంచేశారు. ఇక, పశ్చిమాసియా యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశంలోని చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయన్నారు. ఆ సమయంలో ఇంధన ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించేందుకు ఏ రాష్ట్రం ముందుకు రాలేదన్నారు. దీంతో ఆ భారమంతా కేంద్రంపై పడిందన్నారు. దీని కారణంగా కేంద్రం రూ.12వేల కోట్ల మేర ఆదాయం కోల్పోయిందన్నారు.

# ఇసుక వివాదం రక్తపాతం

**బీజేపీ నేత సహా ముగ్గురు సజీవ దహనం ● ఛత్తీస్‌గఢ్‌లో సంచలనం.. నలుగురు అరెస్ట్**





రాయ్‌పూర్, జూన్ 18: ఛత్తీస్‌గఢ్‌లోని కోరియా జిల్లాలో ఇసుక మైనింగ్ వివాదం ఘోర హత్యాకాండకు దారితీసింది. బీజేపీ నేత, మాజీ జనపద్ పంచాయతీ అధ్యక్షుడు భరత్ సింగ్ (లల్లా సింగ్) సహా ముగ్గురు సజీవ దహనమైన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన సోన్‌హత్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నౌగైన్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం, ఇసుక క్వారీ నిర్వహణకు సంబంధించిన వివాదాన్ని పరిష్కరించేందుకు చర్చల పేరుతో భరత్ సింగ్‌ను ప్రత్యర్థులు పిలిచారు. అక్కడికి చేరుకున్న అనంతరం ఆయన ప్రయాణిస్తున్న ఫార్చ్యూనర్ కారును ట్రక్కులతో చుట్టుముట్టి కదలకుండా అడ్డుకున్నారు. అనంతరం కారుపై పెట్రోల్ పోసి నిప్పంటించడంతో భరత్ సింగ్ కారులోనే సజీవ దహనమయ్యారు. ఈ ఘటనలో భరత్ సింగ్ బంధువులు వీరేంద్ర సింగ్, నాగేంద్ర సింగ్‌లు కూడా తీవ్రంగా గాయపడ్డారు. వారిలో వీరేంద్ర సింగ్ చికిత్స పొందుతూ మృతి చెందగా, మరో బంధువు మయాంక్ సింగ్ బిలాస్‌పూర్‌లోని ఆసుపత్రిలో విషమ పరిస్థితిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికంగా ఇసుక మైనింగ్ వ్యాపారంలో ప్రభావం కలిగిన భరత్ సింగ్ కుటుంబానికి ఆ ప్రాంత ఇసుక క్వారీ కాంట్రాక్టు దక్కింది. అనంతరం ఇసుక తవ్వకాలు, రవాణా, వసూళ్ల విషయంలో భరత్ సింగ్ వర్గానికి, మనోజ్ త్రిపాఠి కుటుంబానికి మధ్య నెలలుగా ఆధిపత్య పోరు కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విభేదాలే చివరకు హింసాత్మక ఘటనకు దారితీసినట్లు భావిస్తున్నారు. ఈ దాడి ముందస్తు ప్రణాళికతో జరిగిన హత్యేనని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ, కేసును సీబీఐతో విచారించాలని డిమాండ్ చేశారు. ఘటన అనంతరం కోరియా జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ఈ కేసులో అక్షత్ త్రిపాఠి, విశాల్ త్రిపాఠి, సత్యప్రకాశ్ త్రిపాఠి, మన్ను త్రిపాఠి అనే నలుగురు ప్రధాన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం తొమ్మిది మందిపై హత్య, హత్యాయత్నం తదితర తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఘటనపై సమగ్ర విచారణ కొనసాగుతోందని అదనపు ఎస్పీ సురేషా చౌబే తెలిపారు.

# నేలకొండపల్లిలో కాంగ్రెస్ నేతల ఫైర్: "దమ్ముంటే ఖమ్మం రా కేటీఆర్"

**పదేళ్ల పాలనలో జిల్లాకు చేసిందేమిటో చెప్పాలని కాంగ్రెస్ సవాల్.. శంకుస్థాపనలు మీవి, పూర్తి చేసింది మేమే**



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** పాలేరు వెంకటగిరిలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు నిప్పులు చెరిగారు. నేలకొండపల్లిలో బుధవారం జరిగిన మీడియా సమావేశం రాజకీయ యుద్ధ వేదికగా మారింది. రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కోడాలి గోవిందరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు బొడ్డు బొందయ్య, సీనియర్ నేత నెల్లూరి భద్రయ్య కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**"చెవులుండి వినలేరు, కళ్లుండి చూడలేరు"**

రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ "ఖమ్మం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కనిపించకపోతే అది మీ రాజకీయ అంధత్వం. పదేళ్లు అధికారంలో ఉండి ఎన్ని రోడ్లు పూర్తి చేశారు? ఎన్ని ఇళ్లు ఇచ్చారు? ఎన్ని రేషన్ కార్డులు మంజూరు చేశారు? రైతుల కోసం ఏం చేశారు? ప్రజలే మీ పాలనకు మార్కులు వేస్తారు" అని సవాల్ విసిరారు.

**శంకుస్థాపనలు మీవి.. పూర్తి చేసింది మేమే**

పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం శంకుస్థాపనలకే పరిమితమైందని, అసలు పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూర్తి చేస్తున్నారని అన్నారు. సురేద్దెపల్లి రోడ్డు, రాయగూడెం అభివృద్ధి పనులు, మార్కెట్ యార్డులు, గృహాల పంపిణీ, విద్యా వైద్య రంగాల్లో జరుగుతున్న పనులు ప్రజలకు కనిపిస్తున్నాయని తెలిపారు. "మీరు ఫౌండేషన్ స్టోన్లు వేసి ఫొటోలు దిగారు. మేము పనులు పూర్తి చేసి ప్రజలకు అందిస్తున్నాం" అని ఎద్దేవా చేశారు.

**పొంగులేటి పేరు వినగానే వణుకు**

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు మాట్లాడుతూ "పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేరు వినగానే కేటీఆర్‌కు ఉలిక్కిపాటు మొదలవుతోంది. ఖమ్మంలో కాంగ్రెస్ సాధిస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. అధికారం పోయిన బాధ ఇంకా తగ్గలేదు" అని విమర్శించారు.

**దెయ్యం వేదాలు వల్లించినట్లు**

జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య మాట్లాడుతూ "బీఆర్ఎస్ పాలనలో జరిగిన భూకబ్జాలు, అవినీతి, కమిషన్ దందాలు ప్రజలు మర్చిపోలేదు. అలాంటి పార్టీ నాయకులు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం దెయ్యం వేదాలు వల్లించినట్టే ఉంది" అని మండిపడ్డారు. దళితులు, బీసీలు, రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు.

**బహిరంగ సవాల్**

"మీ అభివృద్ధి ఏంటి? మా అభివృద్ధి ఏంటి? ఖమ్మం జిల్లాలో ఏ గ్రామానికి అయినా రండి. ప్రజల మధ్య కూర్చొని చర్చిద్దాం. దమ్ముంటే రా కేటీఆర్. ఖమ్మం ప్రజలే తీర్పు చెబుతారు" అని కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. పదేళ్లు పాలించి ఖమ్మంకు చేసింది ఏమిటో చెప్పు, లేకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పు అని డిమాండ్ చేశారు.

## పిండిప్రోలులో విత్తన దుకాణాల తనిఖీ



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో గురువారం వ్యవసాయ, పోలీస్ అధికారులు ఉమ్మడిగా విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి (ఏఓ) శ్రీనారెడ్డి సీతారామరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి.ఈ సందర్భంగా దుకాణాలలోని స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, 'ఓ' ఫామ్‌లు, జిఓటీ నివేదికలు, కంపెనీల మరియు డీలర్ల లైసెన్సులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు నిబంధనల ప్రకారం రికార్డులను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ (ఏఈఓ) కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ వెంకట్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన రేషన్ డీలర్లు



**కీసర, రాజముద్ర న్యూస్:** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర మండలం పరిధి లో నూతనంగా రేషన్ షాపు లను పొందిన రేషన్ డీలర్లు మండల అధ్యక్షుడు తటాకం వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో గురువారం కీసర నూతన ఆర్డీవో నల్లా వెంకట్ రెడ్డి నీ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆర్డీవో వెంకట్ రెడ్డి డీలర్లతో మాట్లాడుతూ.. పౌర సరఫరా లో భాగంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సన్న బియ్యం పంపిణీ చెయ్యాలని వారికి సూచించారు. మీ మీ పరిధిలో పంపిణీ కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైన తమ దృష్టికి తీసుకురావాలని సమస్యలు తలెత్తకుండా మేము సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీర్యాల డీలర్ ప్రభాకర్, నూతన డీలర్లు సంతోష్ , భాను, శిరీష సంపత్, నర్మద పరుశురాం, మేఘ తదితరులు పాల్గొన్నారు.



## నేలకొండపల్లి: రైతు అవగాహన సదస్సు విజయవంతం

**పామాయిల్, ఉద్యాన పంటలతో తెలంగాణను సస్యశ్యామలం చేద్దాం: రాయల్ నాగేశ్వరరావు**

**ఖమ్మం రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి స్థానిక శ్రీకర గార్డెన్‌లో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈరోజు రైతు అవగాహన సదస్సు దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు 500 మంది రైతులు హాజరయ్యారు. సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య అధ్యక్షత వహించిన ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణలో పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచాలని, రైతులు ఉద్యాన పంటల వైపు మళ్లి ఎక్కువ దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి రైతు ఆధునిక పద్ధతులు పాటించి మన తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, మధుసూదన్ రావు, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి బి. సరిత, భాస్కర రావు, మిట్టపల్లి సతీష్, పని శ్రీ, అప్పారావు, అపర్ణ, మండల వ్యవసాయ అధికారి, ఏఈఓలుసర్వీస్ సొసైటీ కార్యదర్శి గల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండ రవీంద్ర బాబు, క్యాంపు చైర్మన్ చావా గణపతి రావు, వైస్ చైర్మన్ బెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎల్లమద్ది లెనిన్, సర్వీస్ సభ్యులు తదితరులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన

**గొల్లపల్లి సర్పంచ్ కిషన్ యాదవ్**




**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజు గ్రామ సర్పంచ్ అటికెల కిషన్ యాదవ్, పాఠశాల చైర్మన్ లావణ్య రెడ్డి మల్లేష్ ఆధ్వర్యంలో బాసర సరస్వతి దగ్గర పూజలు చేయించి పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో వి డి సి అధ్యక్షులు అటికెల పెద్ద మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ మర్రి మధుసూదన్, వార్డు మెంబర్స్ కందూరి సాయిలు, మరి ప్రభాకర్, గొల్ల రాజమణి, రెడ్డి మల్లేష్, నవీన్, అటికల లక్ష్మి , కోశాధికారి మర్రి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

**లారీ క్యాబ్లోనే తుదిశ్వాస విడిచిన ఎల్లయ్య**

**రాజముద్ర న్యూస్, సత్తుపల్లి:** పెనుబల్లి మండలం ముత్తగూడెం సమీపంలో గురువారం ఉదయం విషాద ఘటన చోటు చేసుకుంది. సిద్దిపేట జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ ఎస్.ఎల్లయ్య (65) లారీ క్యాబ్లోనే గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు.. ఎల్లయ్య లారీ నడుపుతూ ముత్తగూడెం ప్రాంతానికి చేరుకోగా తీవ్ర ఎండల కారణంగా అలసిపోయి విశ్రాంతి కోసం లారీని రోడ్డుపక్కన నిలిపి క్యాబ్లోనే నిద్రించాడు. ఈ క్రమంలో ఆయనకు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. చాలా సేపు లారీ అనుమానాస్పదంగా నిలిచి ఉండటాన్ని గమనించిన స్థానికులు దగ్గరకు వెళ్లి చూడగా డ్రైవర్ స్పందించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఎండల తీవ్రత, వృద్ధాప్యం కారణంగా గుండెపోటు వచ్చి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్.. యువకుడికి తీవ్ర గాయాలు

**రాజముద్ర న్యూస్, మానకొండూరు:** మానకొండూరు మండలం ఈదులగట్టెపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బైక్ రైడర్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కేశవపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన కాశి ప్రకాష్ (35) కరీంనగర్‌లోని జాండీర్ షోరూమ్‌లో సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకుని కరీంనగర్ నుంచి కన్నాపూర్‌కు బైక్‌పై వెళ్తుండగా ఈదుల గట్టెపల్లి భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా రోడ్డుపై ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ప్రకాష్ తలకు తీవ్ర గాయాలై రోడ్డుపై పడిపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించగా, ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలెట్ మతి గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## మొక్కలు నాటి, సంరక్షించాలి

- డీఎఫ్ ఓ దామోదర్ రెడ్డి
- సూర్యాపేటలో ఘనంగా వనమహోత్సవం




**సూర్యాపేట, రాజముద్ర న్యూస్:** జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో వనమహోత్సవ వేడుకలు గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) దామోదర్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) జె.ఆదిత్య సిబ్బందితో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. అనంతరం డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, వాటిని కేవలం నాటడమే కాకుండా రక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అడవుల రక్షణ అందరి కర్తవ్యమని, ఎవరైనా చట్టవిరుద్ధంగా చెట్లను నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన గట్టిగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,మంజుల,సైదులు, అటవీ శాఖ సిబ్బంది మరియు పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూల్స్ లో అధిక ఫీజు లను నియంత్రణ చేయాలి

- విద్యా హక్కు చట్టం -2009 ని అమలు చేయాలి
- టిఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్




**సూర్యాపేట,రాజముద్ర న్యూస్:** ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులపై నియంత్రం లేదని, ఇష్ట రాజ్యాంగ ఫీజులు వసూలు చేస్తున్నారని, ఫీజులు కట్టలేక చాలామంది మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించలేని పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సూర్యాపేటలో విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారంగా మారిందని, చాలా పాఠశాలలో అడ్డగోలుగా ఫీజు వసూలు చేస్తున్నారని అన్నారు.కొన్ని పాఠశాలలో మధ్యతరగతి వారు తమ పిల్లలను చదివించలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాహక్కు చట్టం 2009 ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లో విద్యాహక్కు చట్టాన్ని జిల్లాలో కచ్చితంగా అమలు చేయాలని అందుకోసం తాము పోరాటం చేస్తామని అన్నారు. పేదలకు రాజ్యాంగం కల్పించిన హక్కును జిల్లా యంత్రాంగం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులతో పాటు పుస్తకాలు ఇంకా యూనిఫాంలు స్టేషనరీ బలవంతంగా అంట కడుతున్నారని, వీటి కోసం పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని వీటి పై జిల్లా యంత్రాంగం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన అన్నారు. ప్రైవేటు స్కూల్స్ లో పేరెంట్స్ కమిటీని పొలిటికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఫీజులపై కచ్చితంగా నియంత్రణ చేయాలని అన్నారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ విద్యార్థి విభాగం ఆధర్యంలో అన్ని పాఠశాలలో తాము ఆందోళన చేస్తామని చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన చేయాలని, మరుగుదొడ్లు సౌకర్యం లేక విద్యార్దినులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేసి పరిశుభ్రంగా ఉంచడానికి తగిన సిబ్బంది నియమించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్పి జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నే మంజుల గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సినీ ఫక్కీలో చోరీ.. రైతుకు చెందిన రూ. లక్ష అపహరణ

- బ్యాంక్‌లో నగదు డ్రా చేసిన వెంటనే మాయమైన డబ్బు
- సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- తనని ఆదుకోవాలని కన్నీరు పెడుతున్న తిరుపయ్య



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో సినీ ఫక్కీలో చోరీ ఘటన చోటుచేసుకుంది. బ్యాంక్ నుంచి నగదు డ్రా చేసుకుని వచ్చిన ఓ రైతు వద్ద నుంచి గుర్తుతెలియని వ్యక్తులు రూ. లక్ష నగదును అపహరించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే... మండలంలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన రైతు కాసాని తిరుపయ్య తన అవసరాల నిమిత్తం నేలకొండపల్లిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖకు వచ్చి రూ. లక్ష నగదును డ్రా చేశాడు. అనంతరం ఆ డబ్బును తన టీవీఎస్ మోపెడ్‌కు తగిలించి సమీపంలోని కిరాణా దుకాణానికి వెళ్లి సరుకులు కొనుగోలు చేశాడు. కొద్దిసేపటి తర్వాత బయటకు వచ్చి చూడగా మోపెడ్‌కు ఉంచిన నగదు కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన తిరుపయ్య చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులతో కలిసి నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

రాజముద్ర ప్రతి అక్షరం - ప్రజల కోసం తెలుగు దిన పత్రిక www.rajamudranews.com

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వి.రాములు



**రాజముద్ర న్యూస్, మంచిర్యాల:** జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు. గురువారం మంచిర్యాల రాజస్వ మండలాధికారి కార్యాలయం, బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్తో కలిసి సందర్శించారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, భూసేకరణ అంశాలపై కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, రికార్డులను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారానికి అందుబాటులోకి తీసుకొచ్చిన భూభారతి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ తదితర సేవలు వేగంగా అందుతున్నాయని, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో భూములు కోల్పోయిన రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వివిధ ధ్రువపత్రాలను నిర్ణీత గడువులోగా జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**రాజముద్ర న్యూస్, మంచిర్యాల:** భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. గురువారం భీమారం మండలంలోని అటవీ ప్రాంతంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, డీసీపీ ఎ.భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, తహశీల్దార్ సదానందం, ఎంపీడీఓ మధుసూదన్, అటవీ డివిజనల్ అధికారి సర్వేశ్వర్, సర్పంచ్ విజయలక్ష్మి తదితరులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 2026 సంవత్సరానికి కేటాయించిన 41లక్షల మొక్కల లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలో ఉన్న మొక్కల వివరాలు, ప్లాంటేషన్ సైట్ల నమోదు, ఇతర సమాచారాన్ని సంబంధిత ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. మొక్కలు నాటిన అనంతరం జియో ట్యాగింగ్ పూర్తి చేసి, రోజువారీగా వివరాలను నవీకరించాలని సూచించారు. రహదారుల ఇరువైపులా, పాఠశాలలు, కళాశాలల ఆవరణలో పూలు, పండ్ల మొక్కలు నాటాలని అన్నారు. జిల్లాలో గనుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటున్న నేపథ్యంలో ఖాళీ ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిచ్కుందలో రైతులకు రూ.41 లక్షల విలువైన విత్తనాల పంపిణీ

**రాజముద్ర న్యూస్, బిచ్కుంద:**
జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గురువారం బిచ్కుందలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు రూ.41 లక్షల విలువైన విత్తనాలను పంపిణీ చేశారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ (ఎన్ఎంఈఓ) కార్యక్రమంలో భాగంగా ఈ విత్తనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులను మోసం చేసే వ్యాపారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు."రైతు ప్రాణం అమూల్యం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉంది. రైతులకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వ్యవసాయ రంగం బలోపేతానికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని సర్వాంగ సుందర నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్
- రూ.1.70 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



**రాజముద్ర న్యూస్, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి సర్వాంగ సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ తెలిపారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా గురువారం పలు మున్సిపల్ అభివృద్ధి పనులకు ఆమె భూమిపూజలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని ఫిల్టర్ బెడ్ వద్ద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్ పనులకు భూమిపూజ చేసినట్లు తెలిపారు. అలాగే వార్డు నం.16 సుందరయ్య నగర్లో రూ.50 లక్షల వ్యయంతో శానిటేషన్ వాహనాల కోసం నిర్మించనున్న ఆధునిక గ్యారేజ్ పనులకు శంకుస్థాపన చేయగా, ఈ గ్యారేజ్లో వాటర్ సర్వీసింగ్, వెల్డింగ్, వాహనాల మరమ్మత్తులు తదితర సౌకర్యాలు ఒకేచోట అందుబాటులో ఉండనున్నాయని తెలిపారు. దీని ద్వారా మున్సిపాలిటీ పరిధిలోని శానిటేషన్ వాహనాల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగుతుందని వివరించారు. జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన ఫ్లడ్ నిధులతో రూ.1.10 కోట్ల వ్యయంతో కల్వర్టులు, ప్యాచ్వర్క్, ఇతర మౌలిక వసతుల పనులు పట్టణంలో వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అదనంగా రూ.10 లక్షల మున్సిపల్ నిధులతో కొనుగోలు చేసిన రోడ్డు క్రాసింగ్ సిమెంట్ పైపుల నిర్మాణ పనులు కూడా వివిధ ప్రాంతాల్లో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మొత్తం రూ.1.70 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, టీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎనగంటి ప్రకాష్, వైస్ చైర్మన్ రోహిత్, కౌన్సిలర్లు స్వాతి మంగేష్, సలీం, జిశాన్, అర్బాజ్, మున్సిపల్ అధికారులు, ఈఈ అరుణ్ కుమార్, డీఈ సందీప్, ఏఈలు కిరణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత



**రాజముద్ర న్యూస్, ఆసిఫాబాద్ :**
వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో అటవీ క్షేత్ర అధికారి కార్యాలయ ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచి పర్యావరణాన్ని రక్షించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరుప్రక్కల, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్యశాలల, పాఠశాలలు, కళాశాలలో ఆవరణలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు, ప్రజలకు అడిగిన మొక్కలు అందించాలని, మొక్కలు నాటడమే కాకుండా రక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన అటవీ రేంజ్ అధికారి రవి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నమోదు సంఖ్య 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్చేలా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, అల్పాహారం, రుచికరమైన మధ్యాహ్న భోజనంతోపాటు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్లో కలకలం...

- దంపతుల దారుణ హత్య....?
- పీర్ల పండుగ వివాదమే కారణమా...?





**రాజముద్ర న్యూస్, ఆసిఫాబాద్ :** మండలంలోని భవాని నగర్లో నివాసముంటున్న బానోతు రాజునాయక్, ఆయన భార్య సుశీలలు బుధవారం రాత్రి ఇంటి ముందు పడుకున్న ప్రాంతంలోనే అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గురువారం ఉదయం నాలుగు గంటల సమయంలో వారితో పాటు పడుకున్న చిన్నపాప ఎంత ఏడుస్తున్నా తల్లిదండ్రులు పలకకపోవడంతో, ఇంట్లో ఉన్న కుమారుడు అనిల్ బయటకు వచ్చి చూశాడు. అప్పటికే వారు మృతి చెంది ఉండడాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు.గత ఏడాది పీర్ల పండుగ సమయంలో గ్రామంలో ఆభరణాలు దొంగతనం కాగా, పోలీసు స్టేషన్లో కేసు పెట్టి, గ్రామస్తులంతా చందా వేసుకుని కొత్త ఆభరణాలు కొనుగోలు చేసి వేడుకలు నిర్వహించారు. ప్రస్తుత సంవత్సరం మళ్లీ పీర్ల పండుగ ప్రారంభమవుతున్న నేపథ్యంలో, తన తండ్రి రాజు నాయక్కు సవారి వస్తుందని, దాంతో దొంగతనానికి పాల్పడిన వారు ఎవరనేది బయట పడిపోతుందనే భయంతోనే ఈ దారుణానికి ఒడిగట్టారని కుమారుడు అనిల్ ఆరోపించాడు. నిజాలు బయటపడితే తాము నేరస్తులం అవుతామని భావించి, ముందస్తు ప్రణాళికతోనే తన తల్లిదండ్రులను హత్య చేశారని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ హత్యకు ముందస్తు ప్రణాళికలో భాగంగానే గత రెండు మూడు రోజుల నుండి అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత నిందితులు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారని, అదే క్రమంలో బుధవారం రాత్రి కూడా విద్యుత్ తీగలను తొలగించి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కుమారుడు అనిల్, బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పట్టణ సీఐ బాలాజీ వరప్రసాద్ తెలిపారు. కేసును అన్ని కోణాల్లో నిష్పక్షపాతంగా విచారించి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు దశలవారీ పోరాటం

- నల్ల బ్యాడ్జీలతో ధర్నా.. ఎమ్మెల్యేకు వినతిపత్రం

**రాజముద్ర న్యూస్, సత్తుపల్లి:** జర్నలిస్టుల హక్కుల సాధన కోసం దశలవారీ ఆందోళనలు చేపట్టాలని సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు నిర్ణయించారు. ఆర్సీ ఇన్చార్జ్లకు మండల స్థాయి అక్రిడేషన్ కార్డులు, జిల్లా బస్సు పాసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ గురువారం సత్తుపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్కు వినతిపత్రం అందజేశారు. గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగిస్తూ అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి లభించే శాశ్వత ప్రయోజనాలైన అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసుల విషయంలో ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం జర్నలిస్టుల మధ్య విభేదాలకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.బ్యూరో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, మండల విలేకరులను వేర్వేరుగా విభజించడం, కార్డుల రంగుల్లో తేడాలు చూపించడం సరైన విధానం కాదన్నారు. జీఓ నం.252 కారణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదన్నారు. గత 15 నుంచి 20 ఏళ్లుగా అమలులో ఉన్న విధానాన్ని కొనసాగిస్తూ నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న ఆర్సీ ఇన్చార్జ్లకు గుర్తింపు కల్పించి, జిల్లా అక్రిడేషన్తో పాటు రాష్ట్ర స్థాయి బస్సు పాసులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు న్యాయం జరగని పక్షంలో తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మాదిరాజు సుధాకర్, భీమిశెట్టి రాము, ఎండి షైబుద్దీన్, చీనేని బాలకృష్ణ, ఎస్కే ఖాదర్ బాబా, తోట కిరణ్, రామ్మెట్టి లక్ష్మణరావు, తడికమల్ల దేవదానం, నిమ్మగడ్డ శ్రీకాంత్, రాజేష్ రెడ్డి, శ్రీను, ఆనంద్, జె.శ్రీనివాస్, మోహన్, రామారావు, సురేష్, మెహరాజ్, గురవయ్య, రామకృష్ణ, గంగాధర్, రాంబాబు, అశోక్, చిరంజీవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## జైనూర్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా మడవి మనోహర్



**రాజముద్ర న్యూస్, జైనూర్:** జైనూర్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా మడవి మనోహర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండలంలోని సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. అనంతరం సంఘం ఉపాధ్యక్షురాలు దుర్వ సింధు మాట్లాడుతూ మడవి మనోహర్ నాయకత్వంలో మండల సర్పంచ్ల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గౌరవ అధ్యక్షుడు రాథోడ్ రాందాస్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, సర్పంచ్ల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు సంఘం కృషి చేయాలని సూచించారు. కార్యదర్శి కనక ప్రతిభ, సహ కార్యదర్శి గంగసాగర్, కోశాధికారి తొడసం రాజేందర్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. నూతన అధ్యక్షుడు మడవి మనోహర్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ల సమస్యలను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు, అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు జాదవ్ విఠల్, చందు, దుర్వ సింధు, కౌసల్య బాయి, జానూ బాయి, అనుసయ, అర్జున్, నిర్మల, సేసేపాల్, ఆత్రం ఆయుబాయి, రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇషాన్ విధ్వంసం.. స్వాన్ ప్రశంసల జల్లు

**లక్నో, జూన్ 18 :** ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో శతకంతో చెలరేగిన భారత యువ బ్యాటర్ ఇషాన్ కిషన్‌పై ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ ప్రశంసల వర్షం కురిపించాడు. జట్టులోకి తిరిగి వచ్చిన తర్వాత ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడిన తీరు తనను ఎంతగానో ఆకట్టుకుందని పేర్కొన్నాడు. లక్నో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ కేవలం 79 బంతుల్లోనే 125 పరుగులు చేసి భారత జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. అతడి ఇన్నింగ్స్‌లో 14 ఫోర్లు, 7 భారీ సిక్సర్లు ఉన్నాయి. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 224 పరుగుల అద్భుత భాగస్వామ్యం నెలకొల్పి ఆఫ్ఘన్ బౌలర్లపై పూర్తిసా-ధ్యి ఆధిపత్యం చెలాయించాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడిన గ్రేమ్ స్వాన్.. జట్టులో ఏ పాత్ర ఇచ్చినా ఇషాన్ సమర్థంగా నిర్వర్తిస్తాడని కొనియాడాడు. “ఇషాన్‌కు ఎలాంటి బాధ్యత అప్పగించినా వెనుకాడడు. జట్టులోకి తిరిగి వచ్చి ఇంత ప్రభావవంతమైన ఇన్నింగ్స్ ఆడటం గొప్ప విషయం. అతడు పరిస్థితులకు తగ్గట్టుగా తన ఆటను మార్చుకోగలడు” అని ప్రశంసించాడు. ఇషాన్ సెంచరీ సాధించిన విధానం తనను మరింత ఆకట్టుకుందని స్వాన్ వెల్లడించాడు. తొలి అర్ధశతకాన్ని ఓపికగా నిర్మించిన ఇషాన్, ఆ తర్వాత దూకుడు పెంచి కేవలం 19 బంతుల్లోనే మరో 50 పరుగులు సాధించడం ప్రత్యేకమని పేర్కొన్నాడు. అయితే అవి అజాగ్రత్తగా ఆడిన షాట్లు కాదని, సరైన బంతులను మాత్రమే ఎంచుకుని బౌండరీలకు తరలించాడని వివరించాడు. ఇషాన్ తన ఆటలో ఉన్న లోపాలను సరిదిద్దుకునేందుకు తీవ్రంగా శ్రమించాడని, గతంలో బలహీనతగా భావించిన అంశాలనే ఇప్పుడు తన బలంగా మార్చుకున్నాడని స్వాన్ అభిప్రాయపడ్డాడు. అదే అతడిని ప్రత్యేక ఆటగాడిగా నిలబెడుతోందని వ్యాఖ్యానించాడు. ఇషాన్, గిల్ జోడీ చెలరేగడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 402 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. అనంతరం భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఆఫ్ఘనిస్థాన్‌ను 232 పరుగులకే పరిమితం చేశారు. ఫలితంగా భారత్ 170 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2–0తో కైవసం చేసుకుని ఆధిపత్యాన్ని చాటుకుంది. ఇషాన్ కిషన్ అద్భుత ఫామ్, శుభ్‌మన్ గిల్ నిలకడైన ఆటతీరు జట్టుకు మరింత బలాన్నిస్తున్నాయని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# రొనాల్డోపై విమర్శలు

## కోహ్లీ పాత వ్యాఖ్యలు మళ్లీ వైరల్

**లిస్బన్, జూన్ 18 :** ఫిఫా ప్రపంచకప్--2026లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన పోర్చుగల్ జట్టు తొలి మ్యాచ్‌లోనే నిరాశపరిచింది. డీఆర్ కాంగోతో జరిగిన పోరులో డ్రాతో సరిపెట్టుకోవడంతో జట్టుతో పాటు స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డోపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తన కెరీర్‌లో చివరి ప్రపంచకప్ ఆడుతున్న రొనాల్డో నుంచి అభిమానులు భారీ ప్రదర్శన ఆశించినప్పటికీ, అతడు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో 143 గోల్స్ సాధించి చరిత్ర సృష్టించిన 41 ఏళ్ల రొనాల్డో ప్రస్తుత టోర్నీలో తన అనుభవాన్ని చూపించలేకపోయాడనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాంగోతో జరిగిన మ్యాచ్‌లో అతడికి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోవడంతో విమర్శకులు మరింతగా విరుచుకుపడుతున్నారు. కొందరు అతడిని జట్టులోకి ఎంపిక చేయడంపైనా ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ గతంలో రొనాల్డోకు మద్దతుగా చేసిన వ్యాఖ్యలు మళ్లీ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. 2022 ఖతార్ ప్రపంచకప్‌లో పోర్చుగల్ నిష్క్రమించిన తర్వాత తీవ్ర నిరాశకు గురైన రొనాల్డోకు అండగా నిలిచిన కోహ్లీ, అతడిని ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ క్రీడాకారుల్లో ఒకడిగా అభివర్ణించాడు. “ఏ ట్రోఫీ అయినా, ఏ టైటిల్ అయినా మీరు ఈ క్రీడకు చేసిన సేవను తగ్గించలేవు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిపై మీరు చూపిన ప్రభావాన్ని ఎలాంటి రికార్డులు కొలవలేవు. మీ ఆటపట్ల ఉన్న అంకితభావం, మైదానంలో చూపించే తపన ప్రతి క్రీడాకారుడికి స్ఫూర్తి. నా దృష్టిలో మీరే అత్యుత్తమ ఆటగాడు” అంటూ కోహ్లీ అప్పట్లో పేర్కొన్నాడు. రొనాల్డో ప్రస్తుత ప్రదర్శనపై స్పందిస్తున్న పలువురు క్రీడా విశ్లేషకులు కూడా అతడి సామర్థ్యం తగ్గలేదని అభిప్రాయపడుతున్నారు. వేగవంతమైన ఆధునిక ఫుట్‌బాల్‌కు అనుగుణంగా జట్టులో సమన్వయం కుదరకపోవడం, సహచర ఆటగాళ్లతో అనుసంధానం ఆశించిన స్థాయిలో లేకపోవడమే ప్రధాన కారణమని చెబుతున్నారు. తమ తమ క్రీడల్లో ఎన్నో శిఖరాలు అధిరోహించిన రొనాల్డో, కోహ్లీ ఇద్దరూ కెరీర్‌లో ఇలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నవారే. విమర్శలకు ఆటతోనే సమాధానం చెప్పిన చరిత్ర వారిద్దరికీ ఉంది. ఇదే నేపథ్యంలో రొనాల్డో కూడా మిగిలిన మ్యాచ్‌ల్లో తన పాత మాంత్రికతను చూపించి పోర్చుగల్ జట్టును విజయపథంలో నడిపించాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగో షాక్.. పోర్చుగల్‌కు డ్రా

**హ్యూస్టన్, జూన్ 18 :** ఫిఫా ప్రపంచకప్–2026 గ్రూప్ ‘కె’ తొలి మ్యాచ్‌లో బలమైన పోర్చుగల్‌కు డీఆర్ కాంగో గట్టి షాక్ ఇచ్చింది. హ్యూస్టన్‌లో జరిగిన ఈ మ్యాచ్ 1–1తో డ్రాగా ముగియడంతో కాంగో ప్రపంచకప్ చరిత్రలో తొలి పాయింట్‌ను ఖాతాలో వేసుకుంది. మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన పోర్చుగల్ ఆరో నిమిషంలోనే ఆధిక్యం సాధించింది. పెడ్రో నెటో అందించిన అద్భుతమైన క్రాస్‌ను జోవావ్ నెవెస్ హెడర్ ద్వారా గోల్‌గా మలచడంతో పోర్చుగల్ 1–0తో ముందంజ వేసింది. అయితే తొలి అర్ధభాగం ముగిసే సమయానికి కాంగో సమాధానం ఇచ్చింది. యోవాన్ విస్సా లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ హెడర్‌తో గోల్ నమోదు చేశాడు. దీంతో స్కోరు 1–1తో సమమైంది. ఇదే ప్రపంచకప్ చరిత్రలో కాంగో జట్టు సాధించిన తొలి గోల్‌గా నమోదైంది. రెండో అర్ధభాగంలో ఇరు జట్లు గెలుపు కోసం ప్రయత్నించినప్పటికీ మరో గోల్ నమోదు కాలేదు. కాంగో రక్షణ శ్రేణి పోర్చుగల్ దాడులను సమర్థంగా అడ్డుకోవడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇక తన కెరీర్‌లో ఆరో ప్రపంచకప్ ఆడుతున్న పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తీవ్రంగా నిరాశపరిచాడు. మొత్తం మ్యాచ్‌లో అతడు కేవలం 29 సార్లు మాత్రమే బంతిని తాకాడు. ప్రపంచకప్ కెరీర్‌లో అతని అత్యల్ప భాగస్వామ్య ప్రదర్శనల్లో ఇది ఒకటిగా నిలిచింది. రెండో అర్ధభాగంలో రొనాల్డోకు రెండు స్పష్టమైన గోల్ అవకాశాలు వచ్చినప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. కాంగో రక్షణ ఆటగాళ్లు అతడిని సమర్థంగా కట్టడి చేయడంతో పోర్చుగల్ పూర్తి పాయింట్లు సాధించే అవకాశాన్ని కోల్పోయింది. ఈ ఫలితంతో గ్రూప్ ‘కె’లో పోటీ ఆసక్తికరంగా మారింది. పోర్చుగల్ తన తదుపరి మ్యాచ్‌లో ఉజ్బెకిస్తాన్‌ను ఎదుర్కోనుండగా, కాంగో మరో సంచలన ఫలితంపై కన్నేసింది.




# మన్‌ప్రీత్ సింగ్‌కు అరుదైన ఘనత

**రోటర్‌డామ్, జూన్ 18 :** భారత హాకీ జట్టు స్టార్ ఆటగాడు మన్‌ప్రీత్ సింగ్ దేశ హాకీ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించాడు. భారత జట్టు తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా సరికొత్త రికార్డు సృష్టించాడు. నెదర్లాండ్స్‌లోని రోటర్‌డామ్ వేదికగా జర్మనీతో జరిగిన ఎఫ్ఐహెచ్ హాకీ ప్రో లీగ్ మ్యాచ్‌లో బరిలోకి దిగిన మన్‌ప్రీత్ తన 413వ అంతర్జాతీయ మ్యాచ్‌ను పూర్తి చేశాడు. దీంతో హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ పేరిట ఉన్న 412 మ్యాచ్‌ల రికార్డును అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ చారిత్రక విజయాన్ని గుర్తిస్తూ హాకీ ఇండియా మన్‌ప్రీత్ సింగ్‌కు రూ.10 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. గత పదిహేనేళ్లుగా భారత హాకీ జట్టుకు అతడు కీలక ఆటగాడిగా సేవలందిస్తున్నాడని, అతని అంకితభావం, నిలకడ అసాధారణమని ప్రశంసించింది. 2011లో కేవలం 19 ఏళ్ల వయసులో భారత జట్టులోకి ప్రవేశించిన మన్‌ప్రీత్, తన ప్రతిభతో జట్టులో కీలక స్థానాన్ని సంపాదించుకున్నాడు. టోక్యో ఒలింపిక్స్, పారిస్ ఒలింపిక్స్‌లలో కాంస్య పతకాలు



గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా నిలిచి దేశానికి గౌరవం తీసుకొచ్చాడు. అంతర్జాతీయ హాకీలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో మన్‌ప్రీత్ ప్రస్తుతం ఐదో స్థానంలో ఉండటం మరో విశేషం. భారత హాకీకి ఆయన అందించిన సేవలు విశేషమైనవిగా క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ సందర్భంగా మన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, భారత్ తరఫున ఇన్ని మ్యాచ్‌లు ఆడటం తనకు గర్వకారణమని పేర్కొన్నాడు. ఈ ఘనతను తన సహచర ఆటగాళ్లు, కోచ్‌లు, కుటుంబ సభ్యులకు అంకితం చేస్తున్నానని తెలిపాడు. భవిష్యత్తులో భారత జట్టుకు ఒలింపిక్ స్వర్ణ పతకం, ప్రపంచకప్ టైటిల్ అందించడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశాడు. హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ మాట్లాడుతూ, మన్‌ప్రీత్ సాధించిన ఈ ఘనత అతని కృషి, క్రమశిక్షణ, అంకితభావానికి నిదర్శనమని అన్నారు. రాబోయే తరాలకు అతడు ఆదర్శంగా నిలుస్తాడని కొనియాడారు. హాకీ ఇండియా ప్రధాన కార్యదర్శి భోలా నాథ్ సింగ్ కూడా మన్‌ప్రీత్‌ను అభినందిస్తూ భారత హాకీకి ఆయన చేసిన సేవలను ప్రశంసించారు.

# వైభవ్‌పై చర్యల ప్రచారం.. బీసీసీఐ ఖండన

**ముంబయి, జూన్ 18 :** శ్రీలంక–ఏ, భారత్–ఏ జట్ల మధ్య జరిగిన ముక్కోణపు వన్డే టోర్నీలో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ప్రవర్తనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి ఖండించింది. మైదానంలో జరిగే ఘటనల విషయంలో బీసీసీఐ నేరుగా జోక్యం చేసుకోదని సంస్థ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. ఈ నెల 9న దంబుల్లా వేదికగా జరిగిన భారత్–ఏ, శ్రీలంక–ఏ మ్యాచ్ అనంతరం ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శ్రీలంక ఆటగాడు విషేన్ హలంబగే భారత యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో హలంబగే దగ్గరకు రావడంతో వైభవ్ అతడిని తోసిన ఘటన చర్చ-నీయాంశమైంది. ఈ ఘటన నేపథ్యంలో వైభవ్‌పై బీసీసీఐ కఠిన చర్యలు తీసుకోనుందనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. దీనిపై స్పందించిన దేవజిత్ సైకియా, మైదానంలో జరిగే సంఘటనలపై నిర్ణయం తీసుకునే అధికారం మ్యాచ్ రిఫరీలు, అంపైర్లకే ఉంటుందని తెలిపారు. “మ్యాచ్ సందర్భంగా చోటుచేసుకునే ఘటనలు పూర్తిగా మ్యాచ్ రిఫరీ, అంపైర్ల పరిధిలోకి వస్తాయి. అలాంటి అంశాల్లో బీసీసీఐ జోక్యం చేసుకోదు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన వ్యవస్థ అమల్లో ఉంది. తుది నిర్ణయం వారి చేతుల్లోనే ఉంటుంది” అని ఆయన స్పష్టం






చేశారు. ఇదిలా ఉండగా, మ్యాచ్ అనంతరం జరిగిన వేర్వేరు ఘటనలకు సంబంధించి శ్రీలంక ఆటగాళ్లు విషేన్ హలంబగే, నీరోషన్ డిక్వెల్లాపై మ్యాచ్ రిఫరీ ప్రదీప్ జయప్రకాశ్ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. సూపర్ ఓవర్ విజయం తర్వాత భారత ఆటగాళ్లను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించినందుకు హలంబగేపై, అతిగా అప్పీల్ చేసినందుకు డిక్వెల్లాపై ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. అయితే వారికి విధించిన శిక్షల స్వరూపం ఏమిటన్న దానిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ఈ అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు వైభవ్ సూర్యవంశీపై ఎలాంటి చర్యలు ఉండవన్న బీసీసీఐ వివరణతో అతడి అభిమానులు ఊరట వ్యక్తం చేస్తున్నారు. యువ ఆటగాళ్ల మధ్య మైదానంలో అప్పుడప్పుడూ ఇలాంటి ఉద్రిక్త పరిస్థితులు సహజమేనని, వాటిని నియంత్రించే బాధ్యత మ్యాచ్ అధికారులదేనని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# క్రోయేషియాపై ఇంగ్లాండ్ విజయం

**డల్లాస్, జూన్ 18 :** ఫిఫా ప్రపంచకప్--2026 గ్రూప్ ఎల్‌లో ఇంగ్లాండ్ జట్టు విజయంతో శుభారంభం చేసింది. టెక్సాస్‌లోని డల్లాస్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత పోరులో క్రోయేషియాను 4–2 తేడాతో ఓడించి పూర్తి పాయింట్లు సాధించింది. కొత్త ప్రధాన శిక్షకుడు థామస్ తుచెల్ ఆధ్వర్యంలో ఇంగ్లాండ్‌కు ఇది తొలి ప్రధాన టోర్నమెంట్ విజయం కావడం విశేషం. మ్యాచ్ ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన ఇంగ్లాండ్‌కు కెప్టెన్ హ్యారీ కేన్ నాయకత్వం వహించాడు. 12వ నిమిషంలో లభించిన పెనాల్టీని గోల్‌గా మలిచి జట్టుకు తొలి ఆధిక్యం అందించాడు. అనంతరం 42వ నిమిషంలో హెడర్ ద్వారా మరో గోల్ నమోదు చేశాడు. దీంతో ప్రపంచకప్‌లలో ఇంగ్లాండ్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన గ్యారీ లినెకర్ 10 గోల్స్ రికార్డును కేన్ సమం చేశాడు. అయితే క్రోయేషియా కూడా గట్టి పోరాటం చేసింది. ఇంగ్లాండ్ రక్షణ విభాగంలోని లోపాలను సద్వినియోగం చేసుకుంటూ 36వ నిమిషంలో మార్టిన్ బాతురినా గోల్ సాధించాడు. తొలి అర్ధభాగం ముగిసే వేళ పెటార్ముసా మరో గోల్ నమోదు చేయడంతో విరామ సమయానికి స్కోరు 2–2తో సమమైంది. రెండో అర్ధభాగంలో ఇంగ్లాండ్ పూర్తిగా ఆధిపత్యం చెలాయించింది. విరామ సమయంలో శిక్షకుడు తుచెల్ ఇచ్చిన సూచనలు జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. రెండో భాగం ప్రారంభమైన రెండు నిమిషాలకే జూడ్ బెల్లింగ్‌హామ్ అద్భుతమైన గోల్ చేసి ఇంగ్లాండ్‌ను మళ్లీ ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. మ్యాచ్ ముగింపుకు ఐదు నిమిషాలు మిగిలి ఉండగా ప్రత్యామ్నాయ ఆటగాడిగా బరిలోకి దిగిన మార్కస్ రాష్‌ఫోర్డ్ మరో గోల్ నమోదు చేశాడు. బుకాయో సాకా అందించిన చక్కటి పాస్‌ను గోల్‌గా మలిచిన రాష్‌ఫోర్డ్ ఇంగ్లాండ్ విజయాన్ని ఖాయం చేశాడు. ఈ విజయంతో గ్రూప్ ఎల్‌లో ఇంగ్లాండ్ బలమైన సందేశం పంపింది. తదుపరి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఘనాతో తలపడనుండగా, క్రోయేషియా పనామాతో పోటీ పడనుంది. ప్రపంచకప్‌లో టైటిల్ ఆశలతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ జట్టు ఈ విజయంతో అభిమానుల్లో భారీ అంచనాలు పెంచింది.



# దివి గ్లామర్‌కు నెటిజన్లు ఫిదా

బుల్లితెర రియాలిటీ షో 'బిగ్‌బాస్' ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నటి దివి వాద్య మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా ఆమె పంచుకున్న స్టైలిష్ ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటూ నెట్టింట వైరల్‌గా మారాయి. ఆధునిక దుస్తుల్లో, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించే హావభావాలతో కనిపించిన దివి ఫొటోలకు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఆమె అందం, ఫ్యాషన్ సెన్స్, గ్లామరస్ లుక్‌పై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'బిగ్‌బాస్' తర్వాత దివి కెరీర్‌లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రారంభంలో చిన్నచిన్న పాత్రలతో సినీ ప్రయాణాన్ని కొనసాగించిన ఆమె, అనంతరం పలు చిత్రాల్లో అవకాశాలు దక్కించుకుని తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. సినిమాలతో పాటు వెబ్‌సిరీస్‌లు, బ్రాండ్ ప్రమోషన్లు, డిజిటల్ కంటెంట్ ద్వారా కూడా దివి తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తోంది. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ఫొటోలు, వీడియోలు, వ్యక్తిగత అప్‌డేట్లు పంచుకుంటూ అభిమానులతో సన్నిహితంగా ఉంటోంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా నటిగా తన ప్రతిభను నిరూపించుకోవాలనే లక్ష్యంతో విభిన్నమైన కథలను ఎంపిక చేసుకుంటోంది. ప్రస్తుతం 'హనీ', 'నెపోలియన్ రిటర్న్స్', 'ష్..' చిత్రాలతో పాటు 'ద్రౌపతి-2' ప్రాజెక్టులోనూ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. వరుస అవకాశాలు, సోషల్ మీడియాలో పెరుగుతున్న ఆదరణతో దివి కెరీర్ మరింత వేగంగా ముందుకు సాగుతోందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. తాజాగా విడుదల చేసిన ఫొటోలు కూడా ఆమెకు ఉన్న క్రేజ్‌ను మరోసారి నిరూపించాయని అభిమానులు చెబుతున్నారు.

# రాయ్ లక్ష్మీ పాత వ్యాఖ్యలు మళ్లీ వైరల్

**సోషల్ మీడియాలో జోరుగా చర్చ.. వ్యక్తిగత జీవితంపై మరోసారి హాట్ టాపిక్**



దక్షిణాది సినీ పరిశ్రమలో గ్లామర్ పాత్రలు, ప్రత్యేక గీతాలతో గుర్తింపు పొందిన ప్రముఖ నటి =ఖుఱ ూఖుఇ-ఎఱ మరోసారి వార్తల్లో నిలిచారు. గతంలో ఆమె చేసిన కొన్ని వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతూ చర్చనీయాంశంగా మారాయి. భారత మాజీ క్రికెట్ జట్టు కెప్టెన్ Mahendra Singh Dhoniతో తన పేరు ముడిపెట్టిన ప్రచారాలపై ఆమె గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఆ ఇంటర్వ్యూలో రాయ్ లక్ష్మీ మాట్లాడుతూ, చాలా సంవత్సరాల క్రితం జరిగిన విషయాలను ఇప్పటికీ ప్రస్తావించడం బాధాకరమని పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అంశాలను పదేపదే చర్చకు తీసుకురావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఇంటర్నెట్‌లో పాత వార్తలు ఇప్పటికీ ప్రచారంలో ఉండటం వల్ల అనవసర చర్చలు జరుగుతున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ పాత వ్యాఖ్యలు మరోసారి వైరల్ కావడంతో నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆమె వ్యక్తిగత గోప్యతను గౌరవించాలని సూచిస్తుండగా, మరికొందరు పాత విషయాలు మళ్లీ చర్చకు రావడం ఆశ్చర్యంగా ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల సినిమాల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తున్న రాయ్ లక్ష్మీ, వివిధ భాషల్లో ఎంపిక చేసిన ప్రాజెక్టుల్లో నటిస్తూ ప్రేక్షకులతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ అభిమానులతో నిరంతరం మమేకమవుతున్నారు.




# 'జననాయగన్' విడుదలపై ఉత్కంఠ

తమిళ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటైన 'జననాయగన్' విడుదలపై కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రముఖ నటుడు విజయ్ రాజకీయాల్లో పూర్తిస్థాయిలో అడుగుపెట్టే ముందు నటించిన చివరి చిత్రంగా ప్రచారం పొందిన ఈ రాజకీయ యాక్షన్ థ్రిల్లర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు సృష్టించింది. అనేక వాయిదాల అనంతరం ఈ చిత్రాన్ని జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ విడుదల పూర్తిగా కేంద్ర చలనచిత్ర ధ్రువీకరణ మండలి అనుమతులపై ఆధారపడి ఉంది. చిత్రానికి సంబంధించిన ధ్రువీకరణ ప్రక్రియ త్వరలో పూర్తవుతుందనే ఆశాభావంతో నిర్మాతలు ఉన్నారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా అనుమతులు లభిస్తే నిర్ణయించిన తేదీకే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, ధ్రువీకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని తెలుస్తోంది. ఒకవేళ నిర్ణీత గడువులోపు అనుమతులు రాకపోతే విడుదల తేదీపై మళ్లీ పునరాలోచన జరిగే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో పంపిణీదారులు, ప్రదర్శకులు కూడా పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు. ప్రఖ్యాత దర్శకుడు హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని భారీ వ్యయంతో నిర్మించారు. ఇందులో విజయ్ సరసన పూజా హెగ్డే, మమిత బైజు కథానాయికలుగా నటించగా, ప్రతినాయక పాత్రలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కనిపించనున్నారు. సంగీత దర్శకుడు అనిరుధ్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం ఇప్పటికే సినీ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. వాస్తవానికి ఈ చిత్రాన్ని గత ఏడాది సంక్రాంతి సందర్భంగా విడుదల చేయాలని భావించారు. అయితే ధ్రువీకరణ ప్రక్రియలో ఎదురైన సాంకేతిక, న్యాయపరమైన సమస్యల కారణంగా విడుదల పలుమార్లు వాయిదా పడింది. వివిధ స్థాయిల్లో వచ్చిన అభ్యంతరాలు, పునఃపరిశీలన ప్రక్రియలు, న్యాయపరమైన వివాదాలు చిత్ర విడుదలను ఆలస్యం చేశాయి. అంతేకాకుండా, కొన్ని నెలల క్రితం చిత్రానికి సంబంధించిన దృశ్యాలు ఆన్‌లైన్‌లో లీక్ కావడం కూడా నిర్మాతలకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. అయినప్పటికీ చిత్రబృందం అన్ని సమస్యలను అధిగమించి విడుదలకు సిద్ధమవుతోంది. రాజకీయ నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో సామాజిక, రాజకీయ అంశాలను ప్రాధాన్యంగా చూపించినట్లు సమాచారం. విజయ్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జూన్ చివరి వారంలో విడుదల ఖరారైతే, ఈ చిత్రం ఈ ఏడాది అత్యంత పెద్ద చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# పంద్రాగస్టుకు విడుదల కానున్న బట్వారా 1947

బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డి యోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హి స్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తా జాగా ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. దేశ విభ జన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థ మవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వా తంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృం దం తాజాగా ప్రకటించింది. గతం లో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావ డంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆ మిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండ టం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డి యోల్ సరసన సీనియర్ స్టార్ హీరో యిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,** Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com